# డిశెంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా?

డిశెంబర్ నెల వస్తుండగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్. “మాస్సె క్రిష్ట” అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. క్రిస్టమస్ అనగా క్రిస్టోస్ మాస్ అంటే “సూర్యదేవుని పండుగ” అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ 354లో లైబెరియస్ మరియు కాన్స్టంటైన్ చక్రవర్తి మొదలగువారు డిశెంబర్ 25న మెస్సీయ జన్మదినంగా చేయాలని సంఘాలకు ఆదేశించారు. అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. మొదటిశతాబ్దపు సంఘచరిత్రగానీ, ఎన్‌సైక్లోపీడియాలుగానీ ఇది క్రైస్తవుల/యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

**క్రిస్మస్ చరిత్ర:** నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమసంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతతహరిత వృక్షము (ఇదే క్రిస్మస్ చెట్టు) మొలిచినట్లును ఆ పచ్చని చెట్టు క్రిందనున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబరు 24రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి T-Mass (Tammuz-Mass) అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తర్వాత ఇదే పండుగ X-Mass (తెలియని ఎవరో ఒక వ్యక్తికి పండుగ) గాను, అటుతరువాత రోమన్‌కథోలిక్ మతగురువుల ద్వారా XT-Mass గాను తదుపరి Christ-Mass క్రిస్టమస్‌గా అవతారమెత్తింది. ఇది అన్యుల పండుగ మాత్రమే.

చరిత్రలోకి వెళ్ళిచూస్తే యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను మెస్సీయ పుట్టుకకు మెలిపెట్టి ఆచరిస్తున్నారు.

**దీపాలు, కొవ్వొత్తులు:** ఢీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు.

**క్రిస్మస్ తాత:** 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నికోలాస్ డచ్ దేశస్థుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే “శాంతాక్లాజ్” గా మారిపోయింది. ఇతడే క్రిస్మస్ తాత. మొదటి శతాబ్దంలో లేడు

**క్రిస్మస్ ట్రీ:** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం. 8-9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవసన్యాసి ఫిర్ చెట్టు కొమ్మలతో “క్రిస్మస్ చెట్టు” మొట్టమొదటిసారిగా తయారుచేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకునే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు:** 1843లో జాన్ కాల్‌కట్ హెూర్ల్సే అనే ఇంగ్లిష్ చిత్రకారుడు మొట్టమొదటిసారిగా క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర కార్డు తయారుచేసాడు. ఆ సంవత్సరము వెయ్యికార్డులు మాత్రమే లండన్‌లో అమ్ముడయ్యాయి.




**1843లో జాన్ కాల్‌కట్ హెూర్ల్సే తయారుచేసిన మొట్టమొదటి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర గ్రీటింగ్‌కార్డు**

**కారల్స్:** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కొరాలిస్‌లో నుండి పుట్టింది. ఫ్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్)గా ప్రచారంలోకి వచ్చాయి. వీటినే క్రైస్తవులు కాపీకొట్టి కారల్స్‌గా పాడుతున్నారు.

**నక్షత్రం:** కూడా అన్య ఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవబోధకుల అబద్దాలంటారా? లూసీఫర్‌ని మించిపోయారు. ఆది అపోస్తలుల అనంతరం అనేకమంది అబద్ధబోధకులు (మత్తయి 24:11, 1యోహాను 4:1) బయలుదేరి అనేకమందిని (మత్తయి 7:13) మోసపర్చుచూ నాశనమునకు నడుపుచున్నారు. ఈ అనేకులు ఒకానొక దినమున మేము నీ నామంలో ప్రార్థించలేదా? నీ నామంలో దయ్యములను వెళ్ళగొట్టలేదా, మేము నీ ప్రజలమే గదాఅని అంటారు. అయితే పరమతండ్రి అంటున్నాడు –“అక్రమముచేయువారలారా, మీరెవరో నేనెన్నడును ఎరుగనని” వారితో చెప్పును. ఎందుకంటే క్రమము కానిదానిని వెంబడించువారు పరలోకం చేరరు. మత్తయి 7:21,22,23. సౌలు రాజు ఆజ్ఞను అతిక్రమించి పైగా తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పరమతండ్రి కొరకే చేసాను అన్నాడు(1సమూ 15:1-3, 10-35). నేడు వాక్యమునకు వ్యతిరేకముగా జీవించు ప్రతీ సంస్థబోధకులు, విశ్వాసులు సౌలువలెనే (1సమూ 15:15,21) వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు చెపుతున్నారు. “డిశెంబరు”లో ఆయన పుట్టలేదని మాకు తెలుసు, ఆ వంక మీదుగా అనేకమందికి సువార్త చేస్తున్నాము గదా! అందులో తప్పేమిటి?, ఆ రోజు ద్వారా ప్రపంచంలో ఎంతో సువార్త జరుగుతుంది గదా!” అంటూ మోసకరమైన మాటలు చెపుతూ ఉన్నారు. అబద్ధమును ప్రేమించువారు, దానిని జరిగించువారు అగ్నిగుండమునకు వెళ్ళవలసివుంటుంది. చర్చిలోను, సి.డిల్లోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను, టి.విల్లోను, పత్రికల్లోను, ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెలుసుకోవాలి. లోలోపల డినామినేషన్ బోధకులకు ఐక్యత లేకపోయినా “ఐక్య క్రిస్మస్” కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయను మ్రానుకెక్కించండి అని ఏక కంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. తప్పుడు పనులు చేయడానికి ఉన్నంత ఐక్యత మంచికి లేదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు (యిర్మీయా 20:10) మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, $3^{1/2}$ సం॥లు సేవ చేసాడనీ చెపుతారు గదా! మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్ ఫ్రైడే రావాలి. మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే, అదీ మోసమే. గుడ్‌ఫ్రైడే ఈస్టర్ సన్‌డే మోసాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇక సంస్థాధిపతులు, రెవరెండ్లు, బిషప్పులు, డాక్టర్లు, సూపర్‌వైజర్లు, పాస్టర్లు, సువార్తికులు, వీరి బోధలు వింటుంటే భలే హాస్యాస్పదంగా ఉంటాయి. “గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట” మరి ఎక్కడున్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్దాలు?

1. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? లూకా 2:8
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి (అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18లో ఉంది. అది 6 నెలలు తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.
3. పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందా? లూకా 2:6,7లో అలాగే వ్రాసివుందా?

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ (1కొరింథీ 5:7) బైబిలు మొదటి నెలయైన నీసాను/అబీబు 14వ తేదీన చనిపోయాడు. ఇక్కడ నుండి 6 నెలలు క్రిందికి వెళితే అదే ఆయన జననం. ఆయన మరణదినం బైబిలు మొదటినెలయైన నీసాను 14వ తేదీ. ఆయన ఈ భూలోకంలో జీవించిన కాలం $33^{1/2}$ సం॥లు అంటే ఆయన మరణానికి-జననానికి 6నెలల వ్యత్యాసం ఖచ్చితంగా ఉంటుంది. ఆ లెక్క ప్రకారం నీసాను 14న ఆయన చనిపోతే ఏతనీమ్15వ తారీఖున ఆయన జన్మదినమవుతుంది. అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి. అదే పర్ణశాలల పండుగ మొదటి దినం.

| | | | |
|---|---|---|---|
| 1వ నెల | నీసాన్ 14 | ఎస్తేరు 3:7 | మరణం |
| 2వ నెల | జీఫ్ | 1రాజులు 6:1 | 6 నెలల గ్యాప్ |
| 3వ నెల | సీవాన్ | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల | తమ్మూజ్ | జెకర్యా 8:19 | |
| 5వ నెల | అవ్ | యిర్మీయా 52:12 | |
| 6వ నెల | ఏలూల్ | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల | ఏతనీమ్ 15 | 1రాజులు 8:2 | జననము |

ఏతనీమనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎప్పుడూ డిశెంబర్‌లో రాదు. గనుక అబద్ధ బోధకుల క్రిస్మస్ నుండి, క్రొత్త సంవత్సరం నుండి బయటకు రండి. వారి పాపంలో పాలిభాగస్తులు కాకుడి.

P.T.O


**AOTLE-INDIA**

MALIKIPURAM - 533 253

E.G.Dist., A.P., India

Cell : 98493 85038

www.aotle-india.org

**ప్రాంతీయ చిరునామా:**